# నవాబు పెట్ మండల స్థాయి సమీక్ష సమావేశం సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించిన.

**నవాబుపేట్ మండల ఎంపీడీవో అనురాధ ముఖ్యఅతిథిగా సి ఈ ఓ సుధీర్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కవిత పాల్గొన్నారు**




నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవపేట్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశ సామర్థ్య వృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు. అదేవిధంగా మండలంలోని 32 గ్రామాలకు సంబంధించిన సర్పంచుల సమక్షంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండలం లోని శాఖల అధికారులు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ. మండలంలోని 25 వేల 300 ఎకరాలకు సాగు చేస్తున్నారని తెలిపారు ఆర్టికల్చర్ అగ్రికల్చర్ లో చివరగా పది రోజులలో వర్షాలు కురువక ఎల్ ని నో రైతులు ఆందోళన చెల్లకుండా ఉండాలని తెలిపారు గత వారం రోజుల్లో కురుస్తున్న వర్షాలకు రైతులకు సరైన నీరు అందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు అదేవిధంగా రైతులకు జనం విత్తనాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఎనిమిది వందల పత్తి విత్తనాలు ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. రైతు వేదికలో పంటలను ఆన్లైన్ మెంట్ కచ్చితంగా చేసుకోవాలి తెలిపారు చొప్పున ఇవ్వడం జరిగింది అన్నారు ఇప్పటికి 17 కోట్ల 36 లక్షలు రైతులకు ఇవ్వడం జరిగింది తెలిపారు 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు ఉన్నవారు కచ్చితంగా భూమి ఉన్న వారికి రైతు బీమా ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా గ్రామంలో రైతులకు ఐదు లక్షలు రూపాయల రైతు బీమా వెంటనే ఇచ్చే విధంగా పలు సంక్షేమ పథకాలను వ్యవసాయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది రైతులకు అన్ని విధాలుగా సమస్యలు రాకుండా చూసుకుంటామని తెలిపారు.మండలంలో విద్యుత్ సమస్యలు రాకుండా గ్రామములో ప్రజలు కరెంటు పోకుండా వెంటనే తగు జాగ్రత్త తీసుకుంటామని తెలిపారు గ్రామ సర్పంచులు మాట్లాడుతూ కొన్ని చినుకుల వర్షం పడిన కరెంటు పోతుందని కొంచెం గాలి వీచిన కరెంటు ఉండడం లేదని గ్రామాలలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామ సర్పంచ్లు అడగడం జరిగింది . అదేవిధంగా రోడ్ల పక్కన చెట్లు నరికి స్తంభాలు ఏర్పాటు చేయడం ఇంతవరకు సమంజసం అని తెలిపారు ఏఈ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం వచ్చే స్తంభాలను చెట్లకు ఇలాంటి హాని లేకుండా నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్ని విధాలుగా సౌకర్యాలు ఏర్పాటు అయ్యే విధంగా చూసుకుంటున్నామని అదేవిధంగా హెచ్పీ వ్యాక్సిన్ ప్రస్తుతం 20020 మంది పిల్లలకు వేయించడం జరిగిందని దీనిపైన ఎలాంటి అపోహలకు దారి లేకుండా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్పెషల్ ఆఫీసర్ తెలి పారు ప్రస్తుత కురుస్తున్న వర్షాలకు రోడ్ల పైన ఇళ్ల పక్కన మురికి కుంటల్లాగా ఉంటే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉంటుందని దీనిపైన గ్రామ ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు కేజీబీవీఎస్ స్కూల్లో టాయిలెట్లు మరుగుదొడ్లకు ఇబ్బందిగా ఉందని త్రాగునీటి సమస్యలు ఉన్నాయని స్కూల్లో రూములు సమస్యలు వెంటనే తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు నవపేట్ మండలంలో 47 పాఠశాలలు ఉన్నాయని అందులో 2300 మంది విద్యార్థి విద్యార్థులు చదువుకుంటున్నారని. తెలిపారు ప్రతి గ్రామంలో ప్రతి స్కూల్ కి పెయింట్లు వేయడం కాంపౌండ్ వాళ్ళు పూరితవడం త్రాగునీటి సమస్య లేకుండా స్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఆగస్టులోకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ అన్నారు నవపేట్ మండలం పదవ తరగతి రిజల్ట్ జిల్లాలో రెండో స్థానంలో వచ్చిందని గ్రామానికి చెందిన విద్యార్థి మండల్ కాపర్ గా నిలిచి ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డు కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు ప్రభుత్వ స్కూల్లో ఇంకొంచెం టార్గెట్ తీసుకుని విధంగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు అదే విధంగా సర్పంచులు

**ఇద్దరి సర్పంచుల మధ్య వాడి వేడి చర్చ**

మండలంలోని ఆర్ అండ్ బి రోడ్లపై సర్పంచులు మధ్య వాడి వేడి చర్చలు జరిగాయి నవపేట్ మండల ఎమ్మెల్యే అయ్యుండి కూడా మండలం రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఎల్లకొండ సర్పంచ్ కొండలు యాదవ్ విమర్శించగా దానిపైన ఆర్ అండ్ బి అధికారులు ను అడగడంలో ఇద్దరు మధ్య వాగ్వాదం నెలకొంది దాతాదాపు సర్పంచ్ బలంత్ రెడ్డి. అభివృద్ధిపై అడగడానికి మీకేం అవసరంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం నెలకొందని తెలిపారు మండలంలో ఏ గ్రామానికి వెళ్ళిన ఏ ఒక్క రోడ్డు కూడా సరిగ్గా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని పలు గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యేను విమర్శించారు. గ్రాముల అభివృద్ధిపై చర్చిస్తుంటే మధ్యలో మీకెందుకని సర్పంచులు అడగడం జరిగిందని తెలిపారు అంతలోనే పోలీసు లు అధికారులు ఇద్దరి మధ్యలోకి వెళ్లి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. సీఈఓ సుధీర్ మాట్లాడుతూ. ఇద్దరి సర్పంచుల మధ్య ఎలాంటి విభేదాలకు దారి లేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా మండలంలో ని అధికారులతో ఆయన మాట్లాడుతూ. వీ వీ జి రామ్, ఈజీఎస్ పై ప్రజలను అవగాహన తీసుకురావాలని అదేవిధంగా జలసిరి అనే కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం కొత్తగా తీసుకురావడంతో జల సంరక్షణ మన సంరక్షణ అని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ప్రతి రైతుకు పంట కుంట ఉండాలని అదేవిధంగా ప్రారంభం గుంతలను గుట్టల పైన ఏర్పాట అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని వి వి జి రామ్. ఈజీఎస్ పై అవగాహన సదస్సులో నిర్వహణ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి వి జి రామ్ ఈజీఎస్ ఈజీఎస్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సుధీర్ మాట్లాడుతూ. ఈజీఎస్ పనులను పాదదర్శకంగా నాణ్యతతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రతి పనిని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా

చేపట్టాలని తెలిపారుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఈఓ సుధీర్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో. మండల డిప్యూటీ నవీన్ కుమార్ రెడ్డి.మండల ప్రభుత్వ అధికారులు గ్రామాల సర్పంచులు వివిధ శాఖలకు సంబంధించి అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్**

**తాండూరు, జూలై 31**



: నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతన్నను మోసం చేసి నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు మునుముందు జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. తాండూరు ప్రాంతంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు వాడవాడలో వెలిశాయన్నారు. అన్నం పెట్టే రైతన్నకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తే పంట సాగుతో దిగుబడులు అందరికి అన్నం పెట్టే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. కొందరు వ్యాపారులు తమ లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్ముతున్న వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కట్టిన చర్యలు తీసుకోవాలని బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అదే విదంగా కొందరు వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. వాటిపై కూడా వ్యవసాయ ఉన్నతధికారులతో తనిఖీలు చేయించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## సాయి సర్వీసెస్ నుండి 2026 సరికొత్త మోడల్ మారుతీ బ్రీజా విడుదల..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



మదినాగూడ మైత్రీ కమాన్ వద్ద గల సాయి సర్వీసెస్ మారుతీ షో రూమ్ లో గురువారం రోజు సాయంత్రం అత్యాధునిక డిజైన్ తో ఆకర్షణీయమైన మారుతీ సుజుకీ కంపెనీ కి చెందిన బ్రీజా కారు ను విడుదల చేసి కొనుగోలుదారుడు కి అందజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్సూయాన్సర్ గోవర్ధన్ దొడ్డి, మియాపూర్ ట్రాఫిక్ పోలీసు విభాగం కి చెందిన వెంకటయ్య లు ముఖ్య అతిథిలుగా హాజరై సాయి సర్వీసెస్ సి ఈ వో ఉదయ్ కుమార్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం మొదటి కొనుగోలుదారుడు తో కేక్ కట్ చేయించి కారు తాళం ను అందించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్సూయాన్సర్ గోవర్ధన్ దొడ్డి మాట్లాడుతూ సాయి సర్వీసెస్ షో రూమ్ నుండి సుమారు 20 వేల కార్ల ను అమ్మిన ఘనత వహించిన షో రూమ్ నుండి 2026 సరికొత్త ఫీచర్స్ తో విడుదల చేసిన బ్రీజా వాహన దారులను ఆకర్షిస్తుందని అన్నారు. అలాగే షో రూమ్ సేల్స్ విభాగం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఈఓ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఈ బ్రీజా 2026 కారు విడుదల కార్యక్రమం కి విచ్చేసిన ముఖ్య అతిథి లకి కస్టమర్ లకి ధన్యవాదాలు తెలుపుతూ, వాహనదారుల సేవలను అందించడానికి సాయి సర్వీసెస్ మదీనా గూడ బ్రాంచ్ షో రూమ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు.



## హయత్ నగర్ లో స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ అండ్ స్టూడియో ఘనంగా ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (జూలై31):**

హయత్ నగర్ లోని బావచ్చి హోటల్ సమీపంలో బెన్నూరి కాంప్లెక్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్తిక్ డిజిటల్ కలర్ అండ్ స్టూడియోను శుక్రవారం హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేగవంతమైన న్యాయమైన సేవలను అందించేందుకు స్వస్తిక్ డిజిటల్ స్టూడియో కృషి చేయడం అభినందనీయమన్నారు. నేటి ఆధునిక యుగంలో డిజిటల్ సేవలకు ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని నాణ్యమైన సేవలను అందిస్తూ వినియోగదారులకు విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మా వద్ద పాస్ ఫోటోలు, ఫోటో ఫ్రేమింగు, ఆల్బమ్ డిజైనింగ్, లామినేషన్ తదితర సేవలను నాణ్యత సరమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి భాస్కర్, సత్తార్ భాష, అశోక్ యాదవ్, భీమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి



**- ఆర్డీఓ కార్యాలయం ముట్టడి**

తాండూరు, జూలై 31 : ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంఘం నాయకులు ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయాన్ని విద్యార్థుల తో కలిసి ముట్టడించారు. గత 6 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న రూ.8,000 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షకుర్, బీసీ సంఘం మహిళ జిల్లా అధ్యక్షురాలు మధులత , జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, బషీరాబాద్ మండల్ మహిళా అధ్యక్షురాలు వీరమని, మీడియా ఇంచార్జ్ బసవరాజ్, బీసీ సంగం నాయకులు జోసఫ్, రాజు గౌడ్, పరమేష్, తాంద్ర నరేష్, మంతటి రాజు, గొట్లపల్లి రామ్, కిరణ్, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ సీతా రామ స్వామి ఆలయం లో శాకాంబరీ ఉత్సవాలు..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో జరిగిన శాకాంబరి ఉత్సవాల్లో ఆలయ కమిటీ పిలుపు మేరకు యాదవ కార్పొరేషన్ చైర్మన్ ఎం. రఘునాథ్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చైర్మన్ కి అతిథి సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్, రాజమోహన్ రావు, ఓబుల్ రెడ్డి, నాగరాజు యాదవ్, వెంకటేశ్వర్లు, వెంకటరామయ్య, అనంత రెడ్డి, సన్నీ యాదవ్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం

**చింతల్ పురోహితునికి అరుదైన పురస్కారం**

**నీలగిరి వార్త కుత్బుల్లాపూర్ ప్రతినిధి**



టి రమేష్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ పురోహితునికి అరుదైన పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం లభించింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల తమిళనాడు లోని శ్రీరంగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట చింతల్ ద్వారకానగర్కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల. రాము రామానుజాచార్యకు ఆయన అందిస్తున్న విశిష్టమైన పౌరోహిత్య, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి పురోహిత అర్చక రత్న బిరుదుతో సత్కరిం చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షులు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితులు సీత వంశీ భట్టాచా ర్యులు మాట్లాడుతూ రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరా లుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువ లను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రాము రామానుజాచార్యులకు అభినందనలు తెలిపారు.

## మియాపూర్ డివిజన్ పలు ప్రాంతాల్లో సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన యలమంచి ఉదయ్ కిరణ్..

**మియాపూర్ నీలగిరి వార్త ..**



ఆగస్టు 3లోపు ప్రతి అర్హ ఓటరు ఎన్యుమరేషన్ ఫార్మ్ను సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలిఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ ఓటు హక్కును భద్రపరచుకోవాలి" అని మియాపూర్ కాంగ్రెస్ యువనాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ పిలుపునిచ్చారు.శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, డీకే ఎన్క్లేవ్, సాయిరామ్ నగర్ కాలనీ ప్రాంతాల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని యలమంచి ఉదయ్ కిరణ్ విస్తృతంగా పరిశీలించారు.తెలంగాణ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా వివిధ బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ వో లు) నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు, వివరాల ధృవీకరణ, సవరణ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. నమోదు ప్రక్రియ వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగేందుకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ల జాబితాలో సక్రమంగా నమోదైందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, అవసరమైతే వెంటనే సవరణలు చేయించుకోవాలని సూచించారు. అలాగే అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా కుటుంబ సభ్యులు, యువత, స్థానిక ప్రజలు చొరవ చూపాలని కోరారు.సర్ నమోదు మరియు ధృవీకరణకు ఆగస్టు 3, 2026 చివరి తేదీ అని గుర్తు చేస్తూ, ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోపు ఎన్యుమరేషన్ ఫార్మ్ను తప్పనిసరిగా సమర్పించి, తన ప్రజాస్వామ్య హక్కును పరిరక్షించుకోవాలని యలమంచి ఉదయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, రత్నాచారి, సతీష్, రామ్, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ సహకారాన్ని అందించారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం.

**బల్దియా కమిషనర్ టి.వెంకన్న.ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సత్కరించిన కమిషనర్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అభిప్రాయపడ్డారు.మహానగర పాలక సంస్థ లో సుదీర్ఘ కాలం సేవలు అందించి శుక్రవారం పదవి విరమణ పొందుతున్న ఎన్.కృష్ణ (డ్రైవర్), ఎం.ప్రభావతి (సానిటరీ జవాన్),జీ.సారమ్మ (మ్యాన్ మజ్దూర్)లకు బల్దియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథి గా హాజరై సిబ్బందిని శాలువాలతో సత్కరించి జ్ఞాపిక లను ప్రధానం చేశారు.ఈ సందర్భం గా జే ఏ సి ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి, ప్రజారోగ్య పరిరక్షణకు సహకరించిన ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని వారి సేవలు అభినందనీయమని, మున్సిపల్ సర్వీసులో సుదీర్ఘకాలం పాటు వివిధ హోదాల్లో సేవలు అందించి విజయవంతంగా విరమణ పొందడం సంతోషదాయకమని , పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ఆరోగ్యం, ఆనందాలతో గడపాలని ఆకాంక్షించి వారికి రావాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సూపరింటెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్,ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ సెక్రెటరీ అనిల్ బాబు ఈ ఈ లు రవి కుమార్, సంతోష్ బాబు,సంజయ్ కుమార్ లతో పాటు పదవి విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా పర్యటనలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూలై 31 :**



అమెరికా పర్యటనకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెళ్లారు. అమెరికా లోని వర్జీనియా రాష్ట్రంలోని లీస్బర్గ్లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ విప్ శ్యైన్నెం శ్రీనివాస్ రెడ్డితో కలిసి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వైనరీ నిర్వహణ విధానం, వైన్ తయారీ ప్రక్రియలు, పర్యాటక అభివృద్ధికి సంబంధించిన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.అమెరికాలో మంత్రి, తాండూరు ఎమ్మెల్యేవైనరి విధానాన్ని పరిశీలన చెస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

# ప్రభుత్వ చెరువును ధ్వంసం చేసినా చర్యలు లేవా?

**ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం న్యాయస్థాన్ని ఆశ్రయించి..అధికారుల నిర్లక్ష్యంపై పోరాడుతా**

**ఫిర్యాదు చేసిన నాపై, నా తమ్ముడిపై కేసులు నమోదు చేయడం దారుణం: కట్ట స్వామి**

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 31:**



గట్టుపల్ మండలం తేరట్టుపల్లి గ్రామంలోని సర్వే నంబర్--353లో ఉన్న ప్రభుత్వ పెద్ద చెరువు కట్టను అక్రమంగా తొలగించి, చెరువులో నుంచి మట్టి తవ్వి తమ వ్యవసాయ భూమికి దారి ఏర్పాటు చేశారని నేను 2026 ఫిబ్రవరి 12న జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాను. అనంతరం ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులకు కూడా పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. నా ఫిర్యాదు ప్రకారం, చెరువు కట్టను ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, అక్రమాలను అడ్డుకున్న నాపై, నా తమ్ముడిపై కేసులు నమోదు చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉండగా, ఫిర్యాదు చేసిన వారినే ఇబ్బందులకు గురిచేయడం ఏ మేరకు సమంజసమో జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలని కోరుతున్నాను. జిల్లా కలెక్టర్ వెంటనే ఈ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించి, చెరువు కట్టను ధ్వంసం చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే నాపై, నా కుటుంబ సభ్యులపై నమోదుచేసినకేసులనునిష్పక్షపాతంగాపునఃసమీక్షించాలని కోరుతున్నాను. నాపై ఎన్ని కేసులు నమోదు చేసినా వెనుకడుగు వేయను. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం, న్యాయం కోసం చివరి వరకు చట్టబద్ధంగా న్యాయస్థానాల్లో పోరాడుతానని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను.

కట్ట స్వామితేరట్టుపల్లి గ్రామం, గట్టుప్పల మండలం

# బీజేపీ "జనతా వారధి" సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరుభారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో చేపట్టిన "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు పట్టణంలోని 17వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలపై మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 17వ వార్డులో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, వీధి లైట్లు వెలగకపోవడం, మరియు డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా తయారవ్వడంతో స్థానిక ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను బీజేపీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి, వార్డు ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ టౌన్ అధ్యక్షులు సాయి రామకృష్ణంరాజు, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు టి. వాణి, జిల్లా ఉపాధ్యక్షులు పిల్లలమర్రి మురళీకృష్ణ, బోడపాటి ముత్యాలరావు, బాదరాల ఉమామహేశ్వరరావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.ఎ. బేగ్ తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాగల్లు గ్రామంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మిక తనిఖీ





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం చాగల్లు గ్రామంలో ఆకస్మికంగా పర్యటించి పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయం తనిఖీ సందర్భంగా పంచాయతీ బడ్జెట్, ఆదాయం-వ్యయాల నిర్వహణ, శానిటేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు. పంచాయతీకి సుమారు రూ.10 లక్షల ఆదాయం ఉన్న నేపథ్యంలో ఆదాయానికి అనుగుణంగా ఖర్చులు ఉండాలని, ప్రతి రూపాయి పొదుపుగా మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలన్నారు. బడ్జెట్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల సంఖ్య, బాలింతలు, పాలు తాగే చిన్నారుల వివరాలను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న ప్రసూతి, పోషకాహార, వైద్య సేవలపై పి.హెచ్.సి. వైద్యులు కలెక్టర్‌కు వివరించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో శానిటేషన్ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, కాలువలు, చెత్త నిల్వలు, దోమల నివారణ చర్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. మెరికమ్మ, ఎంపీడీవో శ్రీదేవి, పి.హెచ్.సి. వైద్యులు, పంచాయతీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ లో స్వస్తిక్ డిజిటల్ కలర్ ల్యాబ్ అండ్ స్టూడియో ఘనంగా ప్రారంభోత్సవం




**హయత్ నగర్ నీలగిరి వార్త (జూలై31):**

హయత్ నగర్ లోని బావచ్చి హోటల్ సమీపంలో బెన్నూరి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్వస్తిక్ డిజిటల్ కలర్ అండ్ స్టూడియోను శుక్రవారం హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేగవంతమైన న్యాయమైన సేవలను అందించేందుకు స్వస్తిక్ డిజిటల్ స్టూడియో కృషి చేయడం అభినందనీయమన్నారు. నేటి ఆధునిక యుగంలో డిజిటల్ సేవలకు ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని నాణ్యమైన సేవలను అందిస్తూ వినియోగదారులకు విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సామ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మా వద్ద పాస్ ఫోటోలు, ఫోటో ఫ్రేమింగు, ఆల్బమ్ డిజైనింగ్, లామినేషన్ తదితర సేవలను నాణ్యత సరమైన ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారి భాస్కర్, సత్తార్ భాష, అశోక్ యాదవ్, భీమ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వినోద్, కోశాధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...!

మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ..

















బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.

పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.

సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు.

సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులాహారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.

బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయులు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పూటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు..






### ప్రభుత్వం ప్రకటించిన పథకాల అమలు కోసం ఎంసిపిఐ(యు) పోరాటాలు.. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. శుక్రవారంరోజు మియాపూర్, ముజాఫర్ అహ్మద్ నగర్ లో జరిగిన ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ స్థాయి పార్టీ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హైటెక్ హంగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి కాలనీల్లో, పేద ప్రజల మురికివాడల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

వర్షాకాలం వస్తే హైదరాబాదు సముద్రమయం కావడం, ట్రాఫిక్ సమస్య, దీర్ఘకాలిక ఇంటి పట్టాల సమస్య, ఇంటి నెంబర్ల సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు.

ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, తక్షణ ప్రజా పథకాల అమలు కోసం, స్థానిక సమస్యలు, ప్రజల ఆరోగ్యంపై భవిష్యత్తులో ఎంసిపిఐ(యు) ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

దేశానికి విఘాతం కల్పిస్తున్న బిజెపి పాలన

దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతంగా బిజెపి పాలన ఉందని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్.చంద్రశేఖర్ ఆరోపించారు.

దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, వి. తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, జి. మల్లేష్, అంగడి పుష్ప, పి. భాగ్యమ్మ, కర్ర దానయ్య, ఇస్లావత్ దశరథ్ నాయక్,యార్లగడ్డ రాంబాబు, బి.కె. నారాయణ, జి. శివాని, బి. విమల, డి. రంగస్వామి, జి. లలిత, బి. యాదగిరి, ఎస్. రాజు, పి. శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తోడేస్తున్న నిర్లక్ష్యం పాలకులకు పట్టింపు లేదా?

### గల్లంతైన వ్యక్తి ఆచూకీ కనుగొనడంలో ప్రజాప్రతినిదులు, ప్రభుత్వ యంత్రాంగం ఘోర వైఫల్యం..

**శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ధ్వజం..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాలకుల నిర్లక్ష్యానికి, అధికారుల అలసత్వానికి అమాయక ప్రాణాలు బలవుతున్నాయని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి,అల్లఉద్దీన్ పటేల్, మిద్దెల మల్లారెడ్డి,పొట్ట నరేందర్ యదవ్,విజయ్ కుమార్ రెడ్డి,సంగారెడ్డి,జనార్ధన్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ఉన్న ప్రమాదకరమైన నాలాలో పడి గల్లంతైన వృద్ధుడు బాలయ్య (70) ఆచూకీ ఇంతవరకు లభించకపోవడం ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు. పాలకుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు.నిద్రమత్తులో అధికారులు,ప్రజాప్రతినిధులు గాలిలో ప్రాణాలు ..నియోజకవర్గంలో ప్రతి వర్షాకాలం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోందని, మ్యాన్‌హోళ్లు, తెరిచి ఉన్న నాలాల వద్ద కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘోరాలు జరుగుతున్నాయన్నారు. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగి, రక్షణ లేక ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోయిన విషాదాలు కళ్లముందే ఉన్నప్పటికీ.. స్థానిక ప్రజాప్రతినిధులకు,అధికారులకు కనీసం చీమ కుట్టినట్లయినా లేదు. గతం నుంచి గుణపాఠం నేర్చుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఆ దిశగా కనీస ప్రయత్నం చేయడం లేదని వారు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రకటనలే తప్ప పనులు లేవు..అంతా తూతూ మంత్రమే అని బాలయ్య గల్లంతైన తర్వాత అధికారులు,ప్రజాప్రతినిధులు, ఘటనా స్థలానికి వచ్చి.. జీహెచ్ఎంసీ, పోలీసు, ఎన్డీఆర్ఎఫ్, హైడ్రా తదితర శాఖల అధికారులతో కలిసి గాలింపు చర్యలు ముమ్మరం చేశామని చెబుతున్న మాటలు కేవలం తూతూ మంత్రంగా మిగిలిపోతున్నాయని వారు ఎద్దేవా చేశారు. ఇంత ప్రభుత్వ యంత్రాంగం ఉండి, ఆధునిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నా.. గల్లంతైన ఒక మనిషి ఆచూకీని 4 రోజులుగా కనుగొనలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం, అధికారులు, ఎమ్మెల్యే ఉండటం సిగ్గుచేటన్నారు. ఎప్పుడూ ప్రమాదాలు జరిగిన వెంటనే నాలాల వెంట రెయిలింగ్ ఏర్పాటు చేస్తామని, భద్రతా చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికే ప్రజాప్రతినిధులు.. ఆచరణలో మాత్రం చేతులెత్తేస్తున్నారని దుయ్యబట్టారు.కేవలం ప్రాణాలు పోయినప్పుడు మొక్కుబడిగా పరామర్శించి, ఫొటోలకు ఫోజులిచ్చి వెళ్లే సంస్కృతికి ప్రజాప్రతినిధులు, స్వస్తి పలకాలని హితవు పలికారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు నిద్రమత్తు వీడి తక్షణమే బాలయ్య ఆచూకీ కనుగొనాలని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో నాలాలు, మ్యాన్‌హోళ్ల వల్ల ఇలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణమే కట్టుదిట్టమైన శాశ్వత చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.డీ. సలీం,శ్రీనివాస్ రెడ్డి,రాములు,చారి, చందర్ రావు, శభన,అంజి యాదవ్,అనంత రెడ్డి,రాజశేఖర్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డిని మర్యాదగాపూర్వకంగా కలిసిన.

### మాజీ బాలల సంక్షేమ కమిటీ వరంగల్ చైర్మన్ మండల పరుశరాములు, 33 కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్నె రవీందర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ నగర పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ మండల పరశురాములు

మాజీ బాలల సంక్షేమ కమిటీ (జప్త్రఅశ్రీం ఔవశ్రీఞుతీవ జశీఎఎఱవవ) వరంగల్ మాజీ చైర్మన్, సామాజిక సేవకులు మండల పరశురాములు , 33 కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్ణే రవీందర్ , ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఉల్ఫత్ తో కలిసి వరంగల్ నగర పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేతా రెడ్డి, ఖూూ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యమైన అంశాలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నగరంలోని 33 కాలనీలలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత, మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల రక్షణకు మరింత పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా కాలనీలలో రాత్రి వేళల్లో పోలీసు పెట్రోలింగ్‌ను పెంచడం, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా వినియోగాన్ని పూర్తిగా అరికట్టడం, యువతను నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని వివరించారు.అదేవిధంగా కాలనీల వారీగా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం, కాలనీ సంక్షేమ సంఘాలతో పోలీసు శాఖ సమన్వయ సమావేశాలు నిర్వహించడం, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టడం,

సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించడం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తగిన

చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేతా రెడ్డి గారు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలు మరియు కాలనీ సంక్షేమ సంఘాల సహకారంతో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం సానుకూల వాతావరణంలో జరిగింది. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖతో కలిసి పనిచేయడానికి 33 కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

# ముద్ర రుణాలతో చేనేత కార్మికులు ఆర్థికంగా ఎదగాలి

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 31:**



జిల్లాలోని చేనేత కార్మికులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముద్ర రుణ పథకాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని విస్తరించడంతో పాటు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత కళాకారులకు ముద్ర రుణాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.చేనేత రంగం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చే సంప్రదాయ వృత్తి అని, ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడు ముద్ర రుణాలను వినియోగించుకుని తమ వృత్తిని విస్తరించడంతో పాటు కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

ముద్ర పథకం కింద రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. వ్యక్తిగతంగా, చేనేత సహకార సంఘాల ద్వారా లేదా క్లస్టర్ల రూపంలోనూ రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బ్యాంకులు అందించే సబ్సిడీతో కూడిన రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చేనేత కార్మికులకు అవసరమైన సహకారం అందించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.

?చేనేత భరోసా సహా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రతి చేనేత కళాకారుడు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇటీవల చేనేత సహకార సంఘాలకు పాలకవర్గాలు ఏర్పడిన నేపథ్యంలో ఇకపై తరచూ చేనేత కార్మికులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆగస్టు 7న నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాలోని చేనేత కార్మికుల సమస్యలను ప్రత్యేకంగా సమీక్షించి, సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, చేనేత శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, చేనేత కళాకారులు, అధికారులు పాల్గొన్నారు.

## రామన్నపేట లో పెద్ది సుదర్శన్ రెడ్డికి ఘనంగా నివాళి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



గ్రేటర్ వరంగల్ 29 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ తాళ్లపెల్లి రమేష్ ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు నర్సంపేట పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ రామన్నపేట లోని రాజీవ్ గాంధీ విగ్రహం సెంటర్ లో సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామం నల్లబెల్లి కి వెళ్లి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 29 డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్.బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల జగన్. గుండు శ్రీనివాస్. పూజారి కుమారస్వామి గట్టు చందు. మాల్వేరాజు. మైదాన్ కరుణాకర్,గొర్రె అరుణ్, మందచంటి,ఎండి జావిద్. సూరం గోపి. తెలంగాణ సాంబయ్య. రాచర్ల లక్ష్మణ్.తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సీపీ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులు ఎస్. ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏ ఎస్. ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగం లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ పోలీస్ అధికారులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం నిలిచే పోలీస్ అధికారుల తమ వంతు పూర్తి సహకారాన్ని అందించిన కుటుంబ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రస్తుత రోజుల్లో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడంతో నేడు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని. పదవి విరమణ చేసిన అధికారులు తప్పనిసరిగా ఏదో ఒక వ్యాపాకాన్ని ఎంచుకోవాలని, ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, ఇతర పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**ఆసుపత్రులు, పాఠశాలలు, వాణిజ్య సముదాయాల్లో అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లపై ఆకస్మిక తనిఖీలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆసుపత్రులు, ప్రైవేట్ పాఠశాలలు, వాణిజ్య సముదాయాల్లో అగ్నిమాపక భద్రతా (ఫైర్ సేఫ్టీ) ఏర్పాట్లు తప్పనిసరిగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు.

శుక్రవారం జిడబ్లుఎంసి అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగంతో కలిసి కమిషనర్ నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, పాఠశాలలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాజీపేటలోని డి-మార్ట్, రోహిణి ఆసుపత్రి, హనుమకొండ, వరంగల్ నగరాల్లోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రైవేట్ పాఠశాలలు మరియు వాణిజ్య భవనాల్లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అలారం వ్యవస్థలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి భవనం యాజమాన్యం సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను తనిఖీ చేయించి, సంబంధిత ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. గడువు ముగిసిన ఫైర్ సేఫ్టీ అనుమతులతో కార్యకలాపాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, అలాంటి సంస్థలపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నగరంలో ఇంకా ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను ఏర్పాటు చేయని లేదా అవసరమైన భద్రతా పరికరాలు లేని భవనాలను గుర్తించి, ఆయా యాజమాన్యాలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అగ్నిమాపక భద్రత అత్యంత కీలకమని, అన్ని సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించి నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ లింగం, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజేశ్వరరావు, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు వినాయక నిమజ్జనం చెరువులో.

**గుర్తు తెలియని వ్యక్తులు బెల్లం పట్టిక కలపడంతో . చెరువు నుండి దుర్వాసన దుర్వాసన వల్ల స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు ఇబ్బందులు.**



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉర్సు చెరువులోని వినాయక నిమజ్జన గుండంలో గుర్తుతెలియని వ్యక్తులు బెల్లం పట్టిక వేయడం వల్ల ఆ ప్రాంతం అంతయు దుర్వాసనతో నిండి ఉండడం వలన బీసీ హాస్టల్ విద్యార్థులు డీకేనగర్ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 40 డివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి అధికారుల దృష్టికి తీసుకురాగా వరంగల్ మహా నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో ఆ గుండంలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లినారు బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి జవాన్ కృష్ణ నాయకులు హసన్ శంకర్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ స్వచ్ఛమైన నీటిలో బెల్లం పట్టిక వేయడం వలన అందులోని చేపలు జీవరాసులు అన్ని మరణించినాయని దొంగ చాటుగా బెల్లం పటిక వేసిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సంబందించిన అధికారులను మరుపల్ల రవి కోరారు.

# ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో మోసాలు

**రామారెడ్డి పోలీసుల చాకచక్యంతో ఇద్దరు నిందితుల**

**అరెస్ట్ మరియు రిమాండ్ కు తరలింపు.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**




కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపిస్తూ అమాయక ప్రజలను పెట్టుబడుల పేరుతో మోసం చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, రామారెడ్డి ఎస్ఐ మురళి నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని విశ్లేషిస్తూ వచ్చిన సమాచారాల మేరకు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కామారెడ్డి బస్టాండ్ వద్ద విశాఖపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా, ప్రధాన నిందితుడు భూక్య నవీన్ ఏ నరేష్ విదేశాల్లో ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో ఖీబ్‌బతీవ9.ఎశీఎ అనే ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్‌కు సంబంధించిన వివరాలు, మొబైల్ నంబర్ల డేటాను సేకరించినట్లు వెల్లడించాడు.

భారతదేశానికి తిరిగి వచ్చిన అనంతరం వాట్సాప్ ద్వారా పలువురికి ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపించి, “పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయి” అని నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడినట్లు విచారణలో తెలిసింది. నిందితులు బాధితులకు యూజర్ ఐడీలు సృష్టించి వెబ్‌సైట్‌లో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించేవారు. వెబ్‌సైట్‌లో నేరుగా చెల్లింపులు జరగని సందర్భాల్లో తమ యూపీఐ ద్వారా నగదు స్వీకరించి సంబంధిత వెబ్‌సైట్‌లో జమ చేసేవారు. ఇందుకు ప్రతిఫలంగా వారికి 5 శాతం కమిషన్ అందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ వెబ్‌సైట్ ద్వారా దేశవ్యాప్తంగా ఎంతో మంది బాధితులు మోసపోయినట్లు గుర్తించడం జరిగింది.

నిందితులు వివరాలు.



భూక్యా నవీన్, భూక్యా ప్రవీణ్.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

1. హ్రా ల్యాప్‌టాప్-1,
2. మొబైల్ ఫోన్లు-4,
3. రూ. 15,000 నగదు స్వాధీనం.

ఈ కేసులో పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. కేసుకు సంబంధించిన ఇతర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన కామారెడ్డి రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రామన్, రామారెడ్డి ఎస్సై మురలి, సైబర్ క్రైమ్ ఎస్సై నరేష్ మరియు సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ... “ప్రజలు ఆన్‌లైన్ గేమింగ్, పెట్టుబడులు, ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, క్యాష్‌బ్యాక్, రెట్టింపు లాభాలు వంటి పేర్లతో సోషల్ మీడియా, వాట్సాప్, టెలిగ్రామ్ తదితర మాధ్యమాల ద్వారా వచ్చే గుర్తు తెలియని లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని చెప్పే వెబ్‌సైట్లు, యాప్‌లు, వ్యక్తుల మాటలను గుడ్డిగా విశ్వసించి నగదు పంపించడం వల్ల ఆర్థిక మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఏదైనా వెబ్‌సైట్ లేదా యాప్‌లో పెట్టుబడి పెట్టే ముందు దాని విశ్వసనీయతను పూర్తిగా నిర్ధారించుకోవాలి.

ఒకవేళ ఆన్‌లైన్ మోసాలకు గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు ఫోన్ చేయాలి లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. అలాగే సమీప పోలీస్ స్టేషన్‌లో వెంటనే ఫిర్యాదు చేస్తే, సకాలంలో చర్యలు తీసుకుని బాధితులు కోల్పోయిన నగదును హోల్డ్ పెట్టి తిరిగి వచ్చేలా చేసే అవకాశాలు మెరుగవుతాయి.

## చేనేత కుటుంబానికి మాజీ జడ్పీటీసీ కర్నాటి అండ ఆర్థిక సాయం అందజేత

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూలై 31:**

గుండెపోటుతో మృతిచెందిన గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు పిల్లలమర్రి స్వామి నారాయణ కుటుంబానికి మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అండగా నిలిచారు. శుక్రవారం మృతుడి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నేపథ్యంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ తన వంతు బాధ్యతగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, అవసరమైన సందర్భాల్లో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ కూడా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి స్థానికులు, సామాజికవేత్తలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు, చేనేత కార్మికులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని “స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి”ని కలిసి వినతిపత్రంఅందజేసిన” సిపిఎం పార్టీజిల్లాకార్యవర్గసభ్యులు ములకలపల్లి రాములు బృందం”

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జులై 31**



మునగాల: కోదాడ స్థానిక శాసన సభ్యురాలు ఎన్, పద్మావతి రెడ్డి,ని సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు, సిపిఎం పార్టీ బృందం, ఎమ్మెల్యే నివాసం నందు కలిసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఉన్నటువంటి నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని,ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలని,

ఈసందర్భంగావారు కోరారు, ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు,కొక్కిరేణి గ్రామసర్పంచ్ శ్రీను,(బి.ఎన్.) సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు కోసం బాధితుడి ఆవేదన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



నాకు ఇందిరమ్మ ఇల్లు కట్టించుకోవడానికి స్థలం ఉంది, ప్రభుత్వ సలహాదారు ఇందిరమ్మ ఇల్లు కొరకు అప్లై చేశాను. మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ వస్తుందని అధికారులు చెప్పారనీ. కానీ రాలేదనీ కనీసం రెండో విడతలోనైనా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి పర్మిషన్ ఇప్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ ఆలీ ను వేడుకున్నాడు. కామారెడ్డి పట్టణం అన్నేపల్లి రాజు ఎస్సీ దళితవాడకు చెందినటువంటి అన్నేపల్లి రాజు తనకు ఉండడానికి ఇల్లు లేదని బైపాస్ పక్కన చిన్న గుడిసెలో ఉంటున్నానని, అక్కడే వంట చేసుకోని పండుకుంటున్నానని దయచేసి ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను అన్నారు. తాను ఇదే గుడిసెలో వంట చేసుకొని తిని ఇక్కడే పండుకుంటున్నానని అధికారులు నాపై దయవుంచి నాకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ని కోరుతున్నాను అన్నారు.

# గెలిచిన ఆదివాసీల ఆత్మగౌరవం...

**గిరిజనుల మెడ మీద తొలిగిన కత్తి..**

**డెబ్బై ఎకరాల గిరిజన భూమి కోసం పోరాటం..**

**దళారులను నమ్మి గిరిజనేతరులు ఆర్థికంగా మోసపోవద్దు..**

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

: మంచిర్యాల జిల్లా మందమర్రి మండల కేంద్రంగా ఎంతో బలమైన 1/70 చట్టం అమల్లో ఉన్న నిన్నటివరకు ఆది కాగితాలకే పరిమితం అయింది అనేందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి అక్కడ పుట్టుకవస్తున్న భవంతులు, అద్దాల మెడలు.. తొండలు కూడా గుడ్లు పెట్టని గిరిజన భూములకు జాతీయ రహదారి అంటిపెట్టుకుని ఉండటంతో సామాన్యులకు భూములను ఆశ చూపి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. ఉద్యోగులు, దిగిపోయిన ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా గిరిజన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం, అక్రమ నిర్మాణాలు చేపట్టి అమాయకులకు అంటగడుతున్నాయి కొన్ని ముఠా శక్తులు. మాజీ మావోయిస్టులు, వారి సానుభూతి పరులు, పోలీస్ ఉద్యోగులు, అరాచకవాదులు, సంఘవిద్రోహులు, మావోయిస్టు పార్టీ ఫండ్ అంటూ అసాంఘిక శక్తులు, కొందరు రాజకీయ పార్టీలు నాయకులు, కార్యకర్తలు, బాధ్యత గల వ్యక్తులు ఇలా అందరు కలిసి నిర్మించుకున్న నేర సామ్రాజ్యాన్ని కూకటి వేళ్ళతో తొలగిస్తున్నారు స్థానిక ఆదివాసి నాయకపోడ్ సేవ సంఘం, నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు పెద్ది భార్గవ్, గంజి రాజన్న, అరుణ్ కుమార్, పల్లె పృథ్వి రాజులు. ఉట్నూర్ లోని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి పీ.ఓ మందా మకరందు ఐఎస్ఐ అధికారి మంగళవారం ఇచ్చిన తీర్పు ఆదివాసీల నమ్మకాన్ని నిలబెట్టింది. జాతీయ రహదారికి ఆనుకొనీ ఉన్న సర్వే నెంబర్ 350లోని 2.10 ఎకరాల భూమి అక్కడి నిర్మాణాల సమస్య గత దశాబ్ద కాలంగా ట్రైబల్ కోర్ట్ రాష్ట్ర హైకోర్ట్ ల నడుమ నడిచింది. 2016లో అప్పటి కాంగ్రెస్ నాయకులు లేవనెత్తిన ఇందు గార్డెన్ కేసు ఐ.టి.డి.ఏ అధికారుల జోక్యం స్థానిక గిరిజన యువకుల పోరాటం ఇందు గార్డెన్ యజమాని హై కోర్టును ఆశ్రయించడం ఓ పరంపరల సాగింది. గార్డెన్స్ యజమాని బర్డెన్ ఆఫ్ ప్రూఫ్ లో భాగంగా తనకు వారసత్వంగా వస్తున్న భూమిలో నిర్మాణం చేసుకున్నట్లు పీ.ఓ.కు వివరాలు సమర్పించిన నేపథ్యంలో పూర్వపు రెవెన్యూ పత్రాలకు తేడా






ఉన్నట్లు తీర్పు పత్రాలలో పీ.ఓ పేర్కొన్నారు. గార్డెన్స్ యజమాని తనను కావాలని లక్ష్యంగా చేసుకొని డబ్బుల కోసం కొందరు కోర్టు కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని పీ.ఓ.కు వివరించించారు. 2.10 ఎకరాల భూమిని జప్తు చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, మందమర్రి మండల తహశీల్దార్ కు పీ.ఓ ఆర్డర్ కాపీ పంపారు. 2.10 ఎకరాల భూమిలో ఫంక్షన్ హాల్ తో సహా మరో తొమ్మిది మందికి సంబంధించిన నిర్మాణాలు ఉండగా ఇప్పుడు జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని చర్చ జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది..

## గిరిజనుల మెడ మీద తొలిగిన కత్తి.

**అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో ఫంక్షన్ హాల్ యజమానిని మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అనే ప్రశ్నలకు ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఒక్కటే తమ సమస్య కాదు అంటూ ఫంక్షన్ హాల్ సమస్యను పరిష్కారం చూపడంలో ప్రభుత్వం పట్ల తమకు నమ్మకం పెరిగిందని స్పష్టం చేశారు. గిరిజనుల ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకుని పట్టణంలో కొందరు వ్యక్తులు బృందంగా ఏర్పడి తమకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఇప్పుడు వచ్చిన తీర్పు గిరిజనుల మెడ మీద తొలిగిన కత్తి లాంటిదని అన్నారు. ట్రైబల్ కోర్టులో మరో తొమ్మిది కేసులు ఉన్నాయని మందమర్రి మండల కేంద్రంలో సుమారు 70 ఎకరాలకు పైగా భూమికి సంబంధించిన అంశం అంటూ ఇది జాతి సమస్య కాదని తమది జాతీయ సమస్యగా ప్రజలు చూడాలని కోరారు. గిరిజనుల భూములను కొల్లగొట్టి కోట్ల రూపాయలు వెనకవేసుకున్న కొందరు దళారులు గిరిజనేతరులైన సామాన్య ప్రజలను నమ్మించి భూములు అంతగాడుతున్నారని దళారుల మాటలు నమ్మి భూములు లేదా నిర్మాణాలు చేసి ఇస్తున్న ఇళ్లను కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోతున్న గిరిజనులు కావచ్చు దళారుల వద్దు భూములు కొనుగోలు చేస్తున్న సామాన్యులు కావచ్చు ఇద్దరు బాధితులే అని భూముల విషయంలో దళారుల పై విచారణ జరిపించాలని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు..**

## తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల. మై భారత్ పోర్టల్ ఆధ్వర్యంలో. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలలో కళాశాల విద్యార్థినులు విశిష్ట ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. డ్యాన్స్ లో శ్రావ్య అండ్ గ్రూప్ ప్రథమ బహుమతి,నినాద రచన లో కె. మానస ద్వితీయ బహుమతి, భార్గవి తృతీయ బహుమతి మరియు కవితా రచన లో ప్రశర్ష ద్వితీయ బహుమతి,వక్తృత్వ పోటీ లో రాజ భవాని -- ద్వితీయ బహుమతి, గాన పోటీ లో కె. సుప్రియ తృతీయ బహుమతి లు సాధించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి విజేతలను అభినందించి, ఇలాంటి పోటీలలో మరింత ఉత్సాహంగా పాల్గొని. కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రకళ సభ్యులు మౌనిక, యువరాణి, కృష్ణవేణి అలాగే కళాశాల అధ్యాపకులు విజేతలను అభినందిస్తూ వారి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం

**క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి వర్షాల ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రైల్వే స్టేషన్ సమీపంలోని ప్రధాన రోడ్డుపై గత కొన్ని రోజులుగా నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రి ఆవరణలో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలతో పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు ప్రవహిస్తున్న నేపథ్యంలో చెరువు వద్ద సంప్రదాయ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చెరువు పరిసరాలను పరిశీలించి, ప్రస్తుత పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకు వెళ్లవద్దని జాలర్లను హెచ్చరించారు. ప్రజలు ప్రమాదవశాత్తు చెరువు వైపు వెళ్లకుండా తగిన బారికేడ్లు ఏర్పాటు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని మున్సిపల్, పోలీసు అధికారులను ఆదేశించారు.

జీఆర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్ అక్కడి ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,

“ప్రజల ప్రాణ భద్రతే జిల్లా యంత్రాంగం తొలి ప్రాధాన్యం. భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. నీటి నిల్వలు, చెరువులు, కాలువలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి. ప్రజలు కూడా నిర్లక్ష్యం చేయకుండా అధికారుల సూచనలను పాటించి అప్రమత్తంగా ఉండాలి. అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, తహసీల్దార్ హిమబిందు, స్థానిక కౌన్సిలర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎన్. హన్మంతరావు నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి ఎ. వినీత్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సి. హెచ్. వేణుప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వసూళ్లకు పాల్పడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సస్పెన్షన్?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



రహదారిపై వెళ్తున్న వాహనాలను నిలిపివేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి శుక్రవారం ప్రకటన విడుదల చేశచేశారు.

ఈనెల 30న మద్నూర్ పరిధిలోని సలాబత్ పూర్ అంతర్రాష్ట్ర చెక్?పోస్టు వద్ద ఎక్సైజ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి విధుల్లో ఉన్నాడు. అయితే ఆయన మరొక ప్రైవేట్ వ్యక్తితో కలిసి వచ్చిపోయే వాహనాలను నిలిపి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సదరు కానిస్టేబుల్ వసూళ్లకు పాల్పడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారడంతో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి స్పందించారు. ఘటనపై విచారణ జరిపి అతన్ని సస్పెండ్ చేయాలని కరీంనగర్ నోడల్ కార్యాలయానికి నివేదిక పంపించారు. శుక్రవారం కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కరీంనగర్ నోడల్ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ముకుంద రెడ్డి తెలిపారు. సంబంధిత ఉత్తర్వులు కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డికి అందజేసినట్లు పేర్కొన్నారు.

# వరంగల్ జిల్లా నూతన ణవీూ డా. బి. రాజా రెడ్డికి ఘన సన్మానం.


వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ణవీూగా బాధ్యతలు స్వీకరించిన డా. బి. రాజా రెడ్డి ని, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీపోయే రాష్ట్ర అధ్యక్షులు, ×చీఖజ 3194 ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంగా బత్తిని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, వైద్య సిబ్బంది ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, సమర్థవంతమైన పరిపాలనతో జిల్లా ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.
పదవి అనేది కేవలం హోదా కాదు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు లభించిన ఒక గొప్ప బాధ్యత. ఆ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనం.” అని పేర్కొన్నారు.
డా. బి. రాజా రెడ్డి నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య సేవల నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల వరకు వైద్య సేవల నాణ్యత మరింత మెరుగుపడి, ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సిబ్బంది సమన్వయం, ఫార్మసీ సేవల బలోపేతం ప్రజారోగ్య వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో నూతన ణవీూ సహకారం ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. డా. బి. రాజా రెడ్డి కి నూతన బాధ్యతల సందర్భంగా ు-ఖూూ ×చీఖజ 3194 తరఫున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో వరంగల్ జిల్లా ఆరోగ్య రంగం మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ు-ఖూూ హన్మకొండ జిల్లా కార్యదర్శి జి. సతీష్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సంతోష్, జ్యోష్న, వరంగల్ జిల్లా ుంవీజుఖ కార్యదర్శి గుగులోత్ వీరేందర్ నాయక్, ఉపాధ్యక్షులు బుర్ర రవీందర్, ఎ. రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్స్, మెడికల్ ఆఫీసర్స్ యూనియన్ బాధ్యులు పాల్గొన్నారు.

# శ్రీశైలం పద్మశాలి నిత్య అన్న సత్రం కార్యనిర్వహక అధ్యక్షుడిగా రావిరాల చిన్న వీరయ్య ఎన్నిక

దేవరకొండ నీలగిరి వార్త




దేవరకొండ పట్టణానికి చెందిన రావిరాల చిన్న వీరయ్య ను శ్రీశైలం పద్మశాలి నిత్య అన్నదాన సత్రం కార్యనిర్వహక అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఎల్బీనగర్ పద్మశాలి భవనంలో పద్మశాలి అన్న సత్రాల మార్గదర్శకులు శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యులు చిలువేరు కాశీనాథ్ ఆదేశాల అనుసారం జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా జీరపు చంద్రశేఖర్ ను ఎన్నుకోగా దేవరకొండ కు చెందిన రావిరాల చిన్న వీరయ్య ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. గతంలో రావిరాల వీరయ్య శ్రీశైలం పద్మశాలి నిత్య అన్న సత్రానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ప్రస్తుతం ఆయనను కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రావిరాల చిన్న వీరయ్య మాట్లాడుతూ తనకు కార్యనిర్వహక అధ్యక్షులుగా అందజేసిన చిలువేరు కాశీనాథ్ కి అధ్యక్షులు జీరపు చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు తనకు అందించిన పదవికి బాధ్యతతో పని చేస్తానని మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. కమిటీ సభ్యులకు సైతం కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు.

నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :



ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏఎంసి చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్.నడిగూడెం మండలానికి కేటాయించిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. కోదాడ డిపో నుండి నడిగూడెం మండలానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపేందుకు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా బస్సు సౌకర్యం కోసం ఎదురుచూసి ప్రజల ఇబ్బందులు పడ్డారు. ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి నడిగూడెం మండలానికి బస్సు సౌకర్యం కల్పించారని బస్సు సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోదాడ నుండి నడిగూడెం మీదుగా మోతే వరకు బస్సు సౌకర్యం ఉన్నట్లు తెలిపారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని బస్సు వచ్చే గ్రామ ప్రజలు బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మండల ప్రజల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నడిగూడెం నుండి మోతే వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భూత్కూరి వెంకటరెడ్డి,వేల్పుల సోమయ్య, కంభంపాటి సరితా
చైతన్య,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, బాణాల సతీష్ కుమార్, కాసాని మాదవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు విజయరామారావు,పుట్ట చంద్రయ్య,పాతకోట్ల రాము,,షేక్ మౌలానా,యలక శ్రీనివాస్ రెడ్డి,పల్లపు గోపాల్, అక్రమ్,వీరాచారి, దుర్గా,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంలో రేషన్ డీలర్లు

3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీకి ఆదేశాలు.ఇప్పటివరకు 10 శాతం డీలర్లకు కూడా చేరని బియ్యం.
అధికారులు జోక్యం చేసుకొని గడువు పెంచాలని డీలర్ల విన్నపం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఆగస్టు ఒకటవ తేదీ (నేటి) నుంచి మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే. అయితే జూలై 31వ తేదీ రాత్రి వరకు కూడా డీలర్లకు కనీసం 10 శాతం మందికి కూడా రేషన్ బియ్యం షాపులకు చేరుకోక పోవడంతో రేషన్ డీలర్లు ఏమి చేయాలో పాలుపోక అయోమయంలో పడ్డారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మూడు నెలల బియ్యం వినియోగదారులకు ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మూడు నెలల బియ్యం పంపిణీ రేపటి (శనివారం) నుంచి మొదలు కాబోతున్నది. కానీ ఇప్పటివరకు కనీసం 10% షాపులలో కూడా బియ్యం దిగుమతి కాలేదని డీలర్లు వాపోతున్నారు. కనీసం 50% బియ్యం రేషన్ షాపులలో డంప్ అయ్యాకనే బియ్యం పంపిణీ ప్రారంభించాలని డీలర్లు కోరుతున్నారు. వరంగల్, ఖిలా వరంగల్, గీసుకొండ మండలాలను కలుపుకొని మొత్తం 209 రేషన్ షాపులు ఉండగా వాటిలో 10 శాతం డీలర్లకు కూడా ఇప్పటివరకు బియ్యం పంపిణీ జరగకపోవడం గమనార్హం. కనీసం వరంగల్, హనుమకొండ జిల్లాలలో నెలలో చివరి రోజే లిఫ్టింగ్ స్టార్ట్ అయి కనీసం 10 షాపులలో కూడా బియ్యం చేరలేదు. 1వ తేదీ నుంచి పంపిణీ స్టార్ట్ చేస్తే పోర్టబిలిటీ సిస్టమ్ వల్ల లబ్ధిదారులు వారికి నచ్చిన చోట, అనువైన చోట బియ్యం తీసుకెళితే తాము నష్టపోతామని రేషన్ డీలర్లు వాపోతున్నారు.
అలా కాకుండా కనీసం 50 శాతం డీలర్లకు బియ్యం సరఫరా జరిగాకే జిల్లాలో బియ్యం పంపిణీ ప్రారంభించాలని డీలర్లు కోరుతున్నారు. కావున సివిల్ సప్లై అధికారులు పంపిణీ తేదీని ఎక్స్టెన్షన్ చేసి కనీసం 5వ తేదీ నుంచి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లిఫ్టింగ్ స్టార్ట్ కాకపోవడం అధికారుల నిర్లక్ష్యమా, ప్రభుత్వ నిర్లక్ష్యమా అనేది తేలాల్సి ఉంది.
ళ9:05్రావీ, 7/31/2026ి ం91 63098 36406: ?? సార్ ఈ ఐటమ్ కు రేషన్ షాపు బియ్యం ఇచ్చే ఫోటో మీ దగ్గర ఉంటే వాడండి

# ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలమైన ఆయుధం...

శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నాణ్యమైన సేవలే లక్ష్యం..

ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించాలి..

నేరాల నియంత్రణలో అప్రమత్తతే విజయానికి మార్గం..

పేదలకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ధ్యేయం..

సీసీటీవీ వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశం..

మునగాల పోలీసులకు కోదాడ

ఎస్డీపీవో శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశం

మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జులై 31



మునగాల:ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోదాడ ఎస్డీపీవో సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా శుక్రవారం మునగాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన, కోదాడ డీఎస్పీ, శ్రీనివాసరెడ్డి, మునగాల సీఐ డి రామకృష్ణారెడ్డి,తో కలిసి స్టేషన్‌లోని అన్ని విభాగాలు, రికార్డులు, సీసీటీవీ వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై పలు కీలక సూచనలు చేశారు.
ఉన్నతాధికారుల ఆదేశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నేర సమాచార సేకరణ, నేరాల నివారణ, నేరాల ఛేదనలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీటీవీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.
ప్రతి సోమవారం సంబంధిత అధికారులు పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఉండి ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని, గ్రామాల్లో ప్రజా అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సంఘ విద్రోహ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆస్తి సంబంధిత నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, పేదలలో పేదవారికి న్యాయం చేయడమే పోలీసు శాఖ అత్యున్నత సేవ అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ప్రతి పోలీసు అధికారి అంకితభావంతో పనిచేయాలని ఎస్డీపీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై మల్లు సంజీవరెడ్డి, నడిగూడెం ఎస్ఐ తేజస్విని, మోతే ఎస్సై లచ్చిరెడ్డి, ఏ.ఎస్.ఐ.రత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా జబ్బర్ లాల్ నియామకం

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా నల్గొండ జిల్లా,చందంపేట మండలం,దేవరచర్ల గ్రామానికి చెందిన కేతావత్ జబ్బర్ లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు టి ఎస్ ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం,నాణ్యమైన విద్య,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక న్యాయం సాధన కోసం టి ఎస్ ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన జబ్బర్ లాల్ సంస్థ బలోపేతానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సమస్యలపై పోరాడుతూ,విద్యార్థుల హక్కుల సాధన కోసం టి ఎస్ ఎఫ్ మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. నూతనంగా నియమితులైన జబ్బర్ లాల్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని,సంస్థ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సందీప్,మునిలాల్,కైలాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

# వేతన శ్రేణి కోసం విబి -- జి రామ్ -- జి ఉద్యోగుల పెన్‌డౌన్..

మునగాల మండలంలో షట్‌డౌన్ నిరసన.. ఎంపీడీవో. రమేష్ దీన్ దయాల్, కు వినతిపత్రం..

మునగాల ప్రతినిధి
నీలగిరివార్త: జులై 31



మునగాల:వేతన శ్రేణి (పే స్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ పథకం పరిధిలోని విబి- జి రామ్- జి ఉద్యోగులు సోమవారం నుంచి పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర విబి-జి రామ్-జి జేఏసీ పిలుపు మేరకు మునగాల మండలంలో ఉద్యోగులు విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో విబి -జి రామ్-జి ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమకు ఇప్పటికీ వేతన శ్రేణి లేకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిశీలించి తగిన పే స్కేల్ మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునే వరకు శాంతియుతంగా తమ ఆందోళన కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా “మా సేవలకు గుర్తింపు కావాలి.. మా హక్కుగా పే స్కేల్ కావాలి” అంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమేష్ దిన్ దయాల్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



# దేవరకొండ జడ్.పి.హెచ్.ఎస్ పిఎం శ్రీ పాఠశాల హెచ్ఎం ఉద్యోగ విరమణ

దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెస్తూ ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన చేరుపెల్లి శ్రీనివాస్ విద్యాభివృద్ధికి కృషి చేశారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ఆవరణలో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. ఆయనను ఎన్ సి సి విద్యార్థులు స్వాగతం పలికి ఆహ్వానించగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రావు, ఉపాధ్యాయులు బంధుమిత్రులు స్నేహితులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజం గర్వించదగిన వ్యక్తులని అన్నారు. ప్రతి విద్యార్థి జీవితం తరగతి గది నుండి ప్రారంభం అవుతుందని నిష్ణాతులైన ఉత్తమ విద్యార్థులను తయారు చేసే పాత్ర కేవలం ఉపాధ్యాయులకే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, సంతోష్ రెడ్డి, శ్రీపతిరావు కర్నాటి పాండు, కే. అంజయ్య , అబిద్ అలీ, వినయ్ కుమార్, చంద్రయ్య, హేఫ్జీసిబా, శోభారాణి ,శ్రీనయ్య, ప్రవీణ్ కుమార్, పకీర నాయక్, కళ్యాణి ,మేరీ, కుద్రతుల్లాద్ర, హేమ్లా ,సైదులు ,జగదీశ్వర్, లోక్యానాయక్, లక్ష్మయ్య, ,కొండయ్య విజయలక్ష్మి, గణేష్ ,బాబ్జి, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు మొక్కలే ఆధారం

ఆకుపాముల గురుకులంలో మొక్కల నాటడం..34 కంప్యూటర్ల ల్యాబ్ ప్రారంభ

ముఖ్య అతిథులుగా పందిరి నాగిరెడ్డి, ఎస్.ఎస్. రావు

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత -- పందిరి నాగిరెడ్డి..

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జూలై 31



మునగాల:పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర అత్యంత కీలకమని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మునగాల మండలం ఆకుపాముల వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో సీఈవో ఎస్.ఎస్. రావు, ప్రిన్సిపాల్ సీహెచ్. వీరయ్యతో కలిసి ఆయన మొక్కలు నాటి, రాష్ట్ర ప్రభుత్వం అందించిన 34 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు.
మొక్కలు మానవాళికి ప్రాణవాయువైన ఆక్సిజన్‌తో పాటు విలువైన ఔషధాలను అందిస్తాయని నాగిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు.
విద్యార్థులకు కంప్యూటర్ విద్య నేటి కాలంలో అత్యంత అవసరమని, ప్రభుత్వ గురుకుల పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాల ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.
కార్యక్రమం అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పందిరి నాగిరెడ్డి, ఎస్.ఎస్. రావులను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, మధు, స్వాతి, రామకృష్ణ, విజయ్ కుమార్, రాధాకృష్ణ, రాజేష్, బాలసైదులు, వీరస్వామి, రాజ్ కుమార్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## కథానాయికగా గుర్తింపు దక్కని
# కేథరిన్ థెరిసా


**మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించిన కేథరిన్ థెరిసా, ఆ తర్వాత సినీ రంగంలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఇద్దరమ్మాయిలతో' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తొలి చిత్రంలోనే తన అందం, నటనతో మంచి గుర్తింపు సంపాదించింది. సినిమా ఆశించిన విజయాన్ని అందుకోకపోయినా, కేథరిన్‌కు మాత్రం వరుస అవకాశాలు లభించాయి.**

తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లోనూ నటించిన కేథరిన్, పలువురు అగ్ర హీరోల సరసన నటించినప్పటికీ ప్రధాన కథానాయికగా నిలిచే స్థాయి విజయాలు మాత్రం దక్కలేదు. దీంతో కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలతో పాటు ద్వితీయ కథానాయిక పాత్రలను కూడా అంగీకరిస్తూ తన సినీ ప్రయాణాన్ని కొనసాగించింది. అల్లు అర్జున్ నటించిన 'సరైనోడు' చిత్రంలో ద్వితీయ కథానాయికగా నటించిన కేథరిన్‌కు ఆ సినిమా ఘన విజయం తీసుకొచ్చింది. అలాగే రానా దగ్గుబాటి నటించిన 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రంలోనూ కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంది. అనంతరం కళ్యాణ్‌రామ్ నటించిన 'బింబిసార' చిత్రంలోనూ మరో కథానాయికగా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

# చిరంజీవి పుట్టినరోజుకు విశ్వంభర భారీ అప్‌డేట్!

**మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభించారు. ఆగస్టు 22న జరగనున్న చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన నటిస్తున్న ప్రతిష్ఠాత్మక సోషియో--ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి కీలక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.**

దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఎక్కువగా ఉండటంతో విడుదల ఆలస్యమైంది. ప్రస్తుతం చిత్రీకరణ అనంతర పనులు తుదిదశకు చేరుకున్నట్లు సమాచారం. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఈ చిత్రాన్ని దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం ప్రణాళిక రూపొందించినట్లు సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను ఆగస్టు 22న







చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే 'విశ్వంభర' విడుదలకు ఒక రోజు ముందే సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'జైలర్--2' విడుదలయ్యే అవకాశాలు ఉన్నట్లు కూడా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో దసరా సందర్భంగా రెండు భారీ చిత్రాలు ఒకేసారి బరిలోకి దిగితే బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొనే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే విడుదల తేదీలు, ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలపై చిత్రబృందాల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# 'శ్రీనివాస మంగాపురం' ఓటీటీ హక్కులు ప్రైమ్‌కే

సూపర్‌స్టార్ కృష్ణ కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన ఘట్టమనేని జయకృష్ణ నటించిన తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మహేష్‌బాబు అన్న, దివంగత నటుడు రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా నటించడంతో ఈ చిత్రంపై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంలో బాలీవుడ్ నటి రాషా తడాని కథానాయికగా నటించారు. అశ్వినీదత్ సమర్పణలో 'చందమామ కథలు' పతాకంపై జెమినీ కిరణ్ నిర్మించిన ఈ చిత్రం జూలై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ విషయాన్ని చిత్ర ప్రారంభ శీర్షికల్లోనే చిత్రబృందం వెల్లడించింది. దీంతో థియేటర్లలో సినిమా చూసిన తర్వాత ఓటీటీలో ఎప్పుడు అందుబాటులోకి వస్తుందా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, థియేటర్లలో విడుదలైన సుమారు నాలుగు వారాల తర్వాత ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమయ్యే అవకాశం ఉంది. అయితే ప్రసార తేదీపై చిత్రబృందం లేదా ఓటీటీ సంస్థ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. థియేటర్లలో సినిమా ప్రదర్శన, వసూళ్లను బట్టి తేదీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. జయకృష్ణ తొలి చిత్రం కావడం, అజయ్ భూపతి దర్శకత్వం వహించడం, రాషా తడాని కథానాయికగా నటించడం వంటి అంశాలు ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తిని పెంచాయి. భావోద్వేగభరితమైన కథనం, ఆకట్టుకునే దృశ్యాలు, సంగీతం ఈ చిత్రానికి ప్రధాన బలాలుగా నిలుస్తాయని చిత్రబృందం తెలిపింది. ఇటీవలి కాలంలో తెలుగు చిత్రాలకు థియేటర్లతో పాటు ఓటీటీ వేదికల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో 'శ్రీనివాస మంగాపురం' కూడా థియేటర్లలో తన ప్రదర్శన పూర్తైన తర్వాత అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా మరింత విస్తృత ప్రేక్షకులను చేరుకునే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.






# 'ప్యారడైజ్'కు జాన్వీ దూరం
## కాయదు లోహర్‌కు అవకాశం

నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'ప్యారడైజ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' విజయవంతమైన తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నాని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న రెండో చిత్రం కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక ఆసక్తి కనిపిస్తోంది.

**'దసరా', 'హాయ్ నాన్న', 'సరిపోదా శనివారం' విజయాల తర్వాత నాని మరోసారి విభిన్న కథతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తుండగా, సంపూర్ణేష్ బాబు కూడా మరో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.**

ఈ చిత్రంలో కథానాయికగా ప్రస్తుతం కాయదు లోహర్ నటిస్తున్నారు. అయితే తొలుత ఈ పాత్ర కోసం బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌ను సంప్రదించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇతర చిత్రాలతో బిజీగా ఉండటంతో తేదీలు సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ చిత్రాన్ని అంగీకరించలేదని సమాచారం. దీంతో ఆ పాత్రకు కాయదు లోహర్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.



# అభిమానికి అండగా వరుణ్ తేజ్

**మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న అభిమానికి మెరుగైన వైద్యం అందించేందుకు ముందుకొచ్చి మానవత్వాన్ని చాటారు. ఈ విషయం తెలిసిన తర్వాత అభిమానులు సోషల్ మీడియాలో వరుణ్ తేజ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.**

అనంతపురం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, గుత్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు సురేష్ పాటిల్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలుసుకున్న వరుణ్ తేజ్ వెంటనే స్పందించారు. తన తల్లి పద్మజ సహకారంతో హైదరాబాద్‌లోని సిటీ న్యూరో సెంటర్ వైద్యులను సంప్రదించి, ఆయనకు అత్యుత్తమ వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ఆసుపత్రిలో సురేష్ పాటిల్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించారు. చికిత్సకు అయ్యే మొత్తం వైద్య ఖర్చును వరుణ్ తేజ్ స్వయంగా భరించినట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. సురేష్ పాటిల్ పూర్తిగా కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అండగా నిలిచినట్లు సమాచారం.

# మళ్లీ తెరపైకి ముక్త భరణి

**ఒకప్పుడు తమిళ, మలయాళ చిత్రాల్లో తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి ముక్త మరోసారి వార్తల్లో నిలిచారు. హీరో విశాల్ నటించిన 'భరణి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయమైన ఆమె, చాలా కాలం తర్వాత మళ్లీ సినిమాల్లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో కథానాయికగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ముక్త, తక్కువ సంఖ్యలో సినిమాల్లో నటించినప్పటికీ మంచి గుర్తింపు సంపాదించారు. తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు. తెలుగులో ఆమె నటించిన చిత్రం 'ఫోటో'. అయితే ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోకపోవడంతో తెలుగు చిత్రాల్లో ఆమెకు పెద్దగా అవకాశాలు రాలేదు.**

తరువాత తమిళ, మలయాళ భాషల్లో కొన్ని చిత్రాల్లో నటించిన ముక్త, వివాహం అనంతరం సినీ రంగానికి దూరమయ్యారు. 2015లో గాయకురాలు రిమి టోనీ సోదరుడు రింకు టోమీని వివాహం చేసుకున్న ఆమె కుటుంబ జీవితానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండే ముక్త తరచూ తన కుటుంబానికి సంబంధించిన చిత్రాలను అభిమానులతో పంచుకుంటుంటారు. ఆమె కుమార్తె కూడా బాలనటిగా తెరపై కనిపించడం విశేషం. ఇన్నాళ్ల విరామం తర్వాత ముక్త ఇప్పుడు 'కురువై పాప' చిత్రంతో మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెడు తున్నారు.

